జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

మంగళవారం 31, డిసెంబర్ 2024 — పేజీలు 10



## ఎగుమతి చేసే ఉత్పత్తులకు వసతులు కల్పిస్తాం



9లో..

# సంతోషాలతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

## అశ్లీల నృత్యాలకు అనుమతి లేదు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



10లో..

హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 30, ప్రజా జ్యోతి

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు.

# ప్రజావాణి అర్జీలను అధికారులు త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 30, ప్రజా జ్యోతి.

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రెవెన్యూ, తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు అర్జీలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల నుండి వివిధ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 140 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వై. వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, డీఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు..



10లో..

హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి.

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం స్టాల్ ను ఏర్పాటు చేశారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం ఆలయ అభివృద్ధికి సహకరించండి

## శ్రీ మహాదేవ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళపెద్ద ఉపేందర్ గుప్తా.

**రఘునాథపల్లి. డిసెంబర్ 30( ప్రజాజ్యోతి)**

అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని శ్రీ మహాదేవ స్వామి దేవాలయం కమిటీ చేర్మెన్ కూరెళ్ల ఉపేందర్ రేణుక దంపతులు అన్నారు. సోమవారం అమావాస్య సందర్భంగా మండల కేంద్రంలోని మహాదేవ స్వామి ఆలయంలో శివుడికి ప్రత్యేక పూజలు అర్చన నిర్వహించారు అనంతరం డుకిరే బుచ్చి రాములు శాంతమ్మ జ్ఞాపకార్థం వారి మనుమడు దూకిరే మహేందర్ యమునా దంపతులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ. పేదల ఆకలి తీర్చినందుకు దాతల సహకారంతో అన్నదానం ప్రతినెల అమావాస్య రోజున ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు ఆలయ అభివృద్ధి కోసం గ్రామంలోని ప్రజలందరూ



సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ, సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి నేత.అంబటి బాలరాజు.పోకల పోషనాథం.. పోకల హరిప్రసాద్ గుప్తా.వినయ్ కుమార్ గుప్తా,లగిశెట్టి లింగయ్య గుప్తా.. గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల పేర్లు ఆన్ లైన్ లో గల్లంతు

**సిపిఐ,ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్...**

**టేకుమట్లడిసెంబర్ 30 ప్రజాజ్యోతి** న్యూస్ మండలంలోని గ్రామాలలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న నిరుపేదల పేర్లు ఆల్ లైన్ లో చూపెట్టడం లేదు పంచాయతీకార్యదర్శులు ఇంటింటి సర్వలో భాగంగా కొంతమంది పేర్లు కనబడటం లేదు మళ్లీ ప్రభుత్వం ఎప్పుడు అవకాశం ఇస్తే అప్పుడు వచ్చి సర్వే నిర్వహిస్తామని చెప్తున్నారు.అసలైన నిరుపేదల పేర్లు ఆన్ లైన్ లో కనపడకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తా ఉన్నారు మా పేర్లు ఎందుకు కనబడవు మేము కూడా దరఖాస్తు చేసుకున్నాము. ఇలాంటి మిస్టిక్ జరగడానికి అధికారులుకారణమని ఆరోపిస్తున్నాం. డబుల్ బెడ్ రూములు ఇల్లు లేని నిరుపేదలకు అందే విధంగా సర్వే నిర్వహిస్తుంది ప్రభుత్వం కానీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా అసలైన లబ్ధిదారుల పేర్లు ఆన్ లైన్ లో కనబడకపోవడంతో ఆందోళన చెందుతున్నారు తక్షణమే నిరుపేదల ఇండ్లను సర్వే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నీ డిమాండ్ చేస్తాఉన్నాం.ఇల్లు లేని నిరుపేదలకు



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చే విధంగా అసలైన నిరుపేదలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.తక్షణమే ఎవరికైతే ఆన్ లైన్ లో పేర్లు లేవు వాళ్ల అందరి పేర్లు ఎక్కించి సర్వే నిర్వహించాలని అన్నారు.లేకపోతే వాళ్ళందరితో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగీ రాజు,జీడి రాజు రాజయ్య,పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నూతనసంవత్సర వేడుకలు జరుపుకోవాలి

**– న్యూ ఇయర్ పేరుతో అల్లర్లుచేస్తే కఠినచర్యలు**

**– వెంకటాపురం సి.ఐ బండారి కుమార్ హెచ్చరిక**

**వెంకటాపురం,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెంకటాపురం సి.ఐ బండారి.కుమార్ తెలిపారు.సోమవారం పోలీసు శాఖ తరుపున పౌరులందరికి ముందస్తు నూతన సంవత్సర హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని కొన్ని సూచనలు పాటించాలని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా జాగ్రతలు తీసుకోవాలని కోరారు.తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు,ముఖ్యంగా మైనర్లకు బైకులు,కార్లను ఇస్తే..మద్యం మత్తులో వేగంగా,నిర్లక్ష్యంగా నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేయాలని అన్నారు.న్యూ ఇయర్ సందర్భంగా డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు అతివేగంగా,ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు,త్రిబుల్ రైడింగ్ చేసే వారి పై నిఘపెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.31వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంటలోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరారు.అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్



చేసినా,లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుందని,నూతన సంవత్సర వేడుకల గురించి ఎవరికి ప్రత్యేకమైన కార్యక్రమాలకు లేదా,ఈవెంట్లకు పోలీస్ శాఖ ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని తెలిపారు.ఎవరైనా సరే నిబంధనలు ఉల్లంఘించి నూతన సంవత్సర వేడుకల పేరుతో ఈవెంట్స్ కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.డి.జె.సౌండ్ సిస్టమ్స్ పెట్టి శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తూ,వృద్ధలకు, పేషంట్లకు,గర్భవతులకు,పిల్లలకు ప్రాణహాని కలిగే విధంగా చేస్తే వారిపై కఠిన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి వాహనాలను,ఎక్విప్మెంట్ ను సీజ్ చేసి జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని,పై విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ పోలీసు వారితో సహకరించి పూర్తి శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 30** ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గణపురం మండల అధ్యక్షుడు చిలువేరి ఉదయాకర్, సీనియర్ నాయకులు దూడపాక శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తో పాటు పోస్టర్లను రిలిజ్ చేశారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ దృఢంగా నిలబడుతూ వస్తుందని. దీనికి మలి దశ దండోరా ఉద్యమానికి దృడంగా ప్రజల్లో నిలబెట్టడానికి మేడి పాపన్న నాయకత్వంలో జాతి కోసం నిరంతరం పనిచేసే పట్టుదలే ప్రధాన కారణమని. పాపన్న నాయకత్వంలో దేశ రాజధాని ఢిల్లీలో మనువాద బిజెపి ప్రభుత్వంపై దండోరా మోగించడానికి సిద్ధం కావాలని జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై నిరసన ప్రదర్శనలు చేపట్టాలన్నారు. జనవరి 19న హైదరాబాద్ లో జరిగే మాదిగల మహా గర్జనను 58 ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రేణుకుంట్ల రాజేందర్ మహిళా నాయకురాలు ఇంజపెల్లి సమ్మక్క ఎలుక పెల్లి రమేష్ నాగరాణి వెంకటేష్ నిమ్మల రాజసమ్మయ్య మోరే రాజు వెన్నెల శ్రీకాంత్ ఎలికేటి సాంబయ్య పసుల భద్రయ్య మేదర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు

# ప్రశాంతంగా జరుపుకోవాలి

**ఎస్ఐ రేఖ అశోక్**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 30** నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు అన్నారు.నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుడదని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ లకు, బైకులు, కార్లను ఇస్తే..వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసేందుకు అతివేగంప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి పై నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు 31వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు లు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

# కోర్టుకు హాజరైన బి.ఆర్.ఎస్ నాయకులు

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, డిసెంబర్ 30.**

జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పై పెట్టిన అక్రమ కేసును నిరసిస్తూ, అంబేద్కర్ చౌరస్తాలో చేసిన ధర్నా విషయంలో పెట్టిన కేసు గురించి సోమవారం రోజున స్థానిక కోర్టులో బి.ఆర్.ఎస్ నాయకులు కటకం జనార్ధన్ ,మాడా హరీష్ రెడ్డి ,ముంజం పల్లి మురళీధర్, బేబీ చారి తదితరులు కోర్టు ముందు హాజరు కావడం జరిగింది.



# పేదింటి కుటుంబంలో పుట్టి..కళాకారునిగా రాణిస్తూ..!

- ఇప్పలపల్లి గ్రామానికే వన్నె తెస్తున్న శ్రీపతి రామ్ గౌడ్
300 పాటలతో రచయితగా..ఎన్నో అవార్డులు
- శ్రీపతి రామ్ గౌడ్ ను అభినందిస్తున్న గ్రామస్తులు



**మొగుళ్లపల్లి డిసెంబర్ 30 ప్రజాజ్యోతి:** పేదింటి కుటుంబంలో పుట్టిన ఈ ఆణిముత్యం..కళాకారునిగా రాణిస్తూ..ఇప్పలపల్లి గ్రామానికే వన్నె తెస్తున్నాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన శ్రీపతి లక్ష్మీ కోమల- చంద్రమౌళి గౌడ్ దంపతులకు జన్మించిన శ్రీపతి రామ్ గౌడ్ 10వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నప్పటికీ.. సమాజంపై ఉన్న అవగాహనతో పాటల రచయితగా పేరు ప్రఖ్యాతులు గడించాడు. సామాజిక ఉద్యమ కవిగా..అక్షరాన్నే ఆయుధంగా మలుచుకుని..దోపిడి, అవినీతి వ్యవస్థపై తిరుగుబాటు చేసే సాహిత్యంతో తెలంగాణ ఉద్యమానికి ఎన్నో గేయాలను అందించాడు. సమాజం పట్ల చైతన్య గేయాలను వ్రాసి ప్రజలను చైతన్య పర్చడంలో ముఖ్య భూమికను పోషిస్తున్నాడు. రాజకీయ నాయకులకు పాటలు వ్రాసి వారి గెలుపులో క్రియాశీలకంగా వ్యవహరించాడు. 300 పాటలు వ్రాసి ఎన్నో అవార్డులను అందుకున్నాడు. తన పాటల ప్రభంజనంతో ఇప్పలపల్లి గ్రామానికే వన్నె తెస్తుండడంతో..గ్రామస్తులు శ్రీపతి రామ్ గౌడ్ ను అభినందిస్తున్నారు. తన పాటలతో పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు..విద్య నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తెస్తున్న ఈ కోహినూర్ వజ్రం శ్రీపతి రామ్ గౌడ్ ఎన్నో విప్లవ పాటలను రచించాడు. కడు పేదరికంలో కుటుంబాన్ని పోషిస్తూ..ఏనాడు అక్షరాన్ని తాకట్టు పెట్టకుండా జనం కోసమే బ్రతుకుతున్నాడు. కీర్తించే మాటలు..కొట్టే చప్పట్లే తనకు ఆస్తులని పాటలతోనే తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. ఆయనకు చాలా గుర్తింపు తెచ్చిన పాటలు వీరుల గన్న తల్లి రా..వెలిశాల నా పల్లె రా, ఉద్యమాల పోరుబాటలో ఒదిగి.. మండలమై పేరొందిన వమ్మ మొగుళ్లపల్లి, కొత్తగా వెలుగొచ్చెను భూపాలపల్లికి, సలాం..నీకు లాల్ సలాం గాదర్ల సారన్న, ఎన్నాళ్లు ఈ ఆంధ్ర వలస పాలన, అమ్మ రుణం, మణిపూర్ మతవిద్వేశం, మల్లూరు భక్తి గీతాల్లాంటి పాటలు ఆయనకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిపెట్టాయి. ఇలాంటి పాటలను మరెన్నో సమాజానికి అందించారు. రానున్న రోజుల్లో మరెన్నో పాటలను ప్రజలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన పాత్రికేయులతో తెలిపారు. అదేవిధంగా సినిమా రంగం వైపు కూడా తాను అడుగులు వేసేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. తన కెరీర్ లో తనకు ఇష్టమైన పాటల రచయితలు చంద్రబోస్, మిట్టపల్లి సురేందర్, బండి సత్యం, దాసారపు నరేష్, గాయకులు రేలా కుమార్, జూపాక శివ, పుల్యాల నరేష్, శంకర్ బాబు, వడ్లకొండ అనిల్, సంగీత దర్శకుడు హన్మకొండకు చెందిన కిట్టు, అలాగే తనకు ప్రోత్సాహాన్ని అందించేది మాత్రం పెండెం రాజు, యూట్యూబర్ దూడపాక చలపతి, చిలువేరు మల్లయ్య, దూడపాక శ్రీకృష్ణ, దప్పు సత్తి, దూడపాక రాజేశం మరియు గ్రామస్తులు, తోటి కళాకారులని శ్రీపతి రామ్ గౌడ్ అంటున్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వెంకటాపురం,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం పేద ప్రజలు వివిధ రకాల అనారోగ్య సమస్యలకు ప్రైవేటు హాస్పటల్లో ఆపరేషన్లు,ఇతర వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించే చేయూతకు అర్జీ పెట్టుకున్న మండలానికి చెందిన అర్హులకు మంజూరైన చెక్కులను సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల.వెంకట్రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బి.రామలక్ష్మి60వేలు,కె.సుశీలకు55 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మాజీ జెడ్పిటిసి పాయం.రమణ,బ్లాక్ అధ్యక్షులు చిడెం.సాంబశివరావు,యువ నాయకులు బాలసాని. వేణుగోపాల్, శ్రీరాములు.రమేష్,మాజీ ఎంపిటిసిలు గార్లపాటి. రవి,కొండపర్తి. సీతాదేవి,మద్దుకూరి.ప్రసాద్, నాగేశ్వరరావు, కిరణ్,మనోజ్, శ్రీను,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**శాయంపేట డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :** హనుమకొండ జిల్లా శాయంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1991-92, 10వ, తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. చిన్నప్పుడు బోధించిన గురువులను గౌరవంగా సన్మానించారు. విద్యార్థులందరూ తమ పిల్లాపాపలతో సమ్మేళనానికి హాజరయ్యారు. ఆహ్లాదకరంగా పలకరించుకున్నారు. ఒక్కొక్కరు తమ జీవితాలలో జరిగిన మృదు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. జీవితంలో స్థిరపడిన విషయాలను గురువులకు, తమ తోటి సోదరీ, సోదరీమణులతో పరిచయం చేసుకున్నారు.




# దయా హృదయం చాటుకున్న మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి



**లింగాల గణపురం, డిసెంబర్, 31 (ప్రజాజ్యోతి):** మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి మండలంలో పర్యటించారు ఇటీవల అనారోగ్యంతో ప్రమాదవశాత్తు మరణించిన మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ , మార్కెట్ డైరెక్టర్ లు నీలం మోహన్ , శ్రీలత రెడ్డి, బూడిద సదానందం, మండల ఉపాధ్యక్షులు శ్రీ పడిదే రాజశేఖర్, అధికార ప్రతినిధి,భీమా రాజు, మాజీ ఎంపీటీసీ తీగల సిద్దు గౌడ్,భృగు మహర్షి,మాజీ సర్పంచ్ బోట్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన పాఠశాలలను సందర్శించిన సిపిఎం బృందం

**వెంకటాపురం,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక పంచాయతీలోని కలిపాక,ముత్తారం గ్రామాలలో గత నాలుగు నెలల నుంచి గిరిజన ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు లేకపోవడంతో పేద గిరిజన విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని సిపియం పార్టీ మండల కార్యదర్శి గ్యానం.వాసు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం సిపియం పార్టీ బృందం పాఠశాలలను సందర్శించి గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ఐటీడీఏ అధికారులు గిరిజనుల అభివృద్ధి కోసం కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్తున్నా రెండు పాఠశాలలో సుమారు యాభై మంది విద్యార్థుల భవిష్యత్ కోసం కనీసం ఉపాధ్యాయులను కూడా నియమించకపోవడం గిరిజన విద్యార్థుల పట్ల ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.కలిపాక,ముత్తారం గ్రామాలలో ఉన్న ఉపాధ్యాయుల కొరత గురించి గిరిజన ప్రజలు,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేసి తెలియజేసినాగాని ప్రభుత్వ అధికారులు ఇప్పటివరకు పట్టించుకోవడం లేదని అన్నారు.పేద,మధ్యతరగతి విద్యార్థులు ఆయా గ్రామాలలో ఉన్నటువంటి పంట పొలాలు,చెరువులు,



కుంటలకు వెళ్లే పరిస్థితి నెలకొంది.విద్యార్థులకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.ఆ పాఠశాలలకు ఇప్పటికైనా ఉపాధ్యాయులను నియమించకపోతే ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి సిపియం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఆందోళన,పోరాటాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పరిశిక. రాంబాబు, ఇరుప.శీను,గ్రామస్తులు బాడిస.కన్నయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్

**శాయంపేట డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :** పేకాట ఆడుతున్న వ్యక్తుల అరెస్టు ఎస్ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాందారి పేట గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి చెక్క రవికుమార్, ముక్కెర రంజిత్ ను పట్టుకున్నట్టు తెలిపారు. మరో ఇద్దరు కుక్కల సుధాకర్, కొలగాని విష్ణు పరార్ లో ఉన్నట్టు తెలిపారు. వారి నుండి 8100 రూపాయలు మరియు పేకముక్కలను స్వాధీనపరచుకున్నామన్నారు. వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# విధ్వంసం అవుతున్న ఏజెన్సీ విద్య

**– పట్టించుకోని సంబంధిత అధికారులు**

**– అంధకారంలో విద్యార్థుల జీవితాలు**



**వెంకటాపురం,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఏటూరునాగారం ఐటీడీఏ అధికారులు ఏజెన్సీ విద్యను నాశనం చేస్తున్నారని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది.సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలోని అటవీశాఖా విశ్రాంతి భవనంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు ఉయిక. శంకర్,పూనెం.సాయి,కొర్స నర్సింహా మూర్తి మాట్లాడుతూ..ఏటూరునాగారం గిరిజన సంక్షేమ శాఖా గిరిజన విద్యను భ్రష్టు పట్టిస్తోందని,గిరిజన ప్రాథమిక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక ఒక్కొక్కటి మూతపడుతు న్నాయన్నారు.పదుల సంఖ్యలో విద్యార్థులు ఉంటే ఉపాధ్యాయులను నియమించడం లేదన్నారు.వెంకటాపురం మండలంలోని ముత్తారం,కలిపాక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక మూత పడ్డాయని,విద్యా శాఖా అధికారి పైన మండిపడ్డారు.రెండు పాఠశాలల్లో 50 మంది విద్యార్థులు ఉన్నారని,గత నాలుగు నెలలుగా ఉపాధ్యాయులను నియమించ కుండా విద్యార్థులను విద్యకు దూరం చేసిన దుర్మార్గుడు విద్యాశాఖ అధికారి అని అన్నారు.ఏజెన్సీ కి పట్టిన దరిద్రం,గిరిజన విద్యను దిగజార్చిన నయ వంచకుడు అని అన్నారు.విద్యా శాఖా అధికారి చేసిన తప్పులను ప్రాజెక్ట్ అధికారి సమర్థించడాన్ని ఏజెఏసి తీవ్రంగా తప్పు పట్టింది.317 జీఓ ద్వారా వచ్చిన ఉపాధ్యాయుల కారణంగా ఏజెన్సీ విద్య మరింత పతనావస్థకు చేరువయిందని,నాణ్యమైన ఆంగ్ల విద్య దేవుడెరుగును కనీసం నాసిరకం విద్యకు ఆదివాసీ బిడ్డలు నోచుకోవడం లేదని విమర్శించారు.ఏకోపాధ్యాయ పాఠశాలలే అధికంగా ఉన్నాయని,ఏజెన్సీ విద్య కుంట పడడానికి ప్రాజెక్ట్ అధికారి చేతగాని తనమే కారణమని అన్నారు.ఏటూరునాగారం గిరిజన సంక్షేమ శాఖా ఆధ్వర్యంలోని 29 పాఠశాలలు మూతపడడంతో ఆదివాసీ గిరిజన బిడ్డల బ్రతుకులకు తెరపడేలా చేసింది అధికారులే అన్నారు.ఉపాధ్యాయులు కావాలని అడిగితే ప్రజా ప్రతినిధి పైన కేసు పెట్టిన నియంత అన్నారు.నియంతలు ఎప్పుడు ప్రజలకు సేవ చేయలేరని,గిరిజన విద్యా ద్రోహిగా ఆదివాసీ సంఘాలు అభివర్ణించాయి.పాఠశాల పైన ఎటువంటి పర్యవేక్షణ లేదన్నారు.కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని తెలిపారు.పని సమయాల్లో చరవాణితో కాలక్షేపం చేస్తున్నారని తెలియజేసారు.ములుగు వెలుగు యాప్ ని మళ్ళీ పునరుద్ధరించాలని కోరారు. గిరిజన విద్య నాశనం అవుతున్నా జిల్లా మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.ఉపాధ్యాయులు కావాలని ఆదివాసీలు ధర్నాలు చేస్తూ ఉంటే మంత్రి మౌనం దేనికి సంకేతం అని నిలదీశారు.ఆదివాసీ బిడ్డల బ్రతుకులను బలి చేసిన ప్రాజెక్ట్ అధికారి,డిడిల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సి.ఆర్.టి నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేసి ఏజెన్సీ డిఎస్సి ని వెంటనే నిర్వహించాలని అన్నారు.పతనం అవుతున్న ఏజెన్సీ విద్య పైన జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.ఏజెన్సీ విద్య బలోపేతం కొరకు ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఐటీడీఏను వేలమందితో ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం.ప్రతాప్,ఏ.ఎన్.ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# చెల్పూర్ లో పదవి విరమణ వేడుకలు నిర్వహించిన మాజీ ప్రజా ప్రతినిధులు

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 30 :** గత 22 సంవత్సరాలుగా గణపురం మండలంలో పంచాయతీ కార్యదర్శిగా వివిధ హోదాలో పనిచేసిన చింతలపూడి హరిశ్చంద్రా రెడ్డి సేవలు మరువలేనివని చెల్పూర్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అన్నారు. సోమవారం పదవి విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని చెల్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చెల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ కావటి రవీందర్, తాజా మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూధన్ రావు, నాయకులు చెన్నూరి మధుకర్, ముదురుకోళ్ల విద్యాసాగర్ దారకొండ నాగరాజు,కంచర్ల కుమార్, చెన్నూరి శంకర్, సిబ్బంది వేణు,రఘు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు శ్రీ నారాయణ విద్యార్థుల ఎంపిక

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 30**



మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు.ఈనెల 16 నుండి 22వ తేదీ వరకు భూపాలపల్లిలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. 45 కేజీల విభాగంలో ఉదయ్ తేజ్, అక్షిత, 47 కేజీల విభాగంలో ఆర్ రేవంత్, రక్షిత, 67 కేజీల పట్టిక ఎండి నూరుద్దీన్, 70 కేజీల విభాగంలో ఏ సుజిత్,లు ఎంపిక కాగ హన్మకొండ జేఎన్ఎస్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడ పోటీల్లో ఈ నెల 30నుండి వచ్చే నెల రెండు వరకు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను చైర్మన్ ఎన్ .రవి, కరస్పాండెంట్ ఎ.భానుచందర్ , ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి పిఇటి దేవేందర్ , కార్తీక్ లు అభినందించారు.

# కోటగుళ్లకు పోటెత్తిన భక్తులు

**ఘనపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 30**

కోట గుళ్ళ లో ఘనంగా సోమవతి అమావాస్య పూజలు గణపేశ్వరుడు, నందీశ్వరునికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ భారీగా తరలివచ్చిన భక్తజనం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం సోమవతి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నందీశ్వరునికి గణపేశ్వరునికి, పంచామృతాలతో రుద్రాభిషేక నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని, భవాని మాతను ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు పూలమాలతో అలంకరించారు. పూజా కార్యక్రమాల



అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు కటుకూరి శ్రీనివాస్ మామిండ్ల మల్లికార్జున్ కొయ్యల గౌతమ్ గొట్టిముక్కులా శ్రీనివాస్ వాసు అయ్యప్ప స్వామి భక్తులు మరియు శివయ్య భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్ ల బహుకరణ

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 30** గణపురం మండల కేంద్రానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు మచ్చిక పోశాలు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నాగరాజు సోమవారం టీ షర్ట్ లను బహుకరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అందులో భాగంగానే తన వంతుగా క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్ లను అందజేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో క్రీడాకారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని నాగరాజు అన్నారు.



# ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను లోక్ సభలో ప్రస్తావించాలి

**– ఎంపీ కడియం కావ్యకు వినతిపత్రం అందించిన లియాఫీ 1964 యూనియన్ నాయకులు**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):** భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసి) ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య కు లియాఫి 1964 యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. లియాఫి 1964 వరంగల్ డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీ కడియం కావ్య ను యూనియన్ నాయకులంతా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. సుమారు 30 నిమిషాల పాటు సమస్యలన్నీ విన్న ఎంపీ కడియం కావ్య తప్పకుండా ఇట్టి సమస్యలపై పార్లమెంట్లో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్యకు వరంగల్ డివిజన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు వై వి కృష్ణారావు, వరంగల్ 1 బ్రాంచి అధ్యక్షులు శాగి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్, కోశాధికారి చందా విద్యాసాగర్, వరంగల్ 2 బ్రాంచ్ అధ్యక్షులు రాజా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తండా అశోక్, హనుమకొండ బ్రాంచ్ అధ్యక్షులు వాసిరెడ్డి అప్పారావు, నర్సంపేట బ్రాంచ్ కోశాధికారి ఎం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్లి**

**కొత్తగూడ డిసెంబర్30(ప్రజాజ్యోతి)**



ఈరోజు స్థానిక కొత్తగూడ మండల సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బిజెపి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేస్తూ నినాదాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి, ఇడంపాక శ్రీశైలం పార్టీ జిల్లా నాయకులు, బుర్కా వెంకటయ్యలుమాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో బిజెపి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ హోం శాఖ మంత్రి అమిత్ షాన్ వెంటనే భర్త రఫ్ చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ ను కించపరిచే, అగౌరవపరిచే వ్యాఖ్యలను చేయడం ఆయన హోదాకు తగదని ఇది దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమే. అమిత్ షా వ్యాఖ్యలపై ఇప్పటికీ ప్రధానమంత్రి మోడీ స్పందించకపోవడం విచారకరం అని వారు అన్నారు. దేశంలో మతోన్మాద ఫాసిస్టు విధానాలను ప్రజలపై రుద్దుతూ దేశంలో మత ఘర్షణలకు రెచ్చగొట్టుతూ హిందూ మతం వాదాన్ని దేశంలో ప్రచారం చేస్తూ దేశ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న బిజెపి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు ఆసన్నమైనదని వారు అన్నారు. రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్ చేస్తోంది. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు పసునూరి రాజమల్లు, సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ కొత్తగూడ మాజీ జడ్పిటిసి సువర్ణపాక పుల్లక్క, రామ్ సింగ్, తోలం నిర్మల, మండల అధ్యక్షులు ఈసం రామస్వామి, సువర్ణపాక నరసయ్య (బాబీ), సుధాకర్, గట్టి సాంబయ్య, మేడ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే భర్త రఫ్ చేయాలి

**సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన**

**సిపిఎం కార్యాలయం నుండి బచ్చన్నపేట ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ**

**సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ. వెంకటేష్**

**బచ్చన్నపేట డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని సోమవారం సిపిఎం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ నిరసన చేసారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వాక్యాలు చేయడం బిజెపి అనుసరిస్తున్న మనువాద విధానానికి నిదర్శనం అన్నారు. వెంటనే అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని కేంద్రమంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు ఇప్పుడు దేశానికి రాజ్యాంగం పనికిరాదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగం లోకి చెప్పించి అమలు చేయడానికి కుట్ర పన్నుతుందన్నారు. దేశంలో ప్రజల సంపాదన దోచిపెట్టి అదానీ ఆస్తులు పెంచే పనిలో కేంద్ర ప్రభుత్వము ఉందని ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా అలాగే అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలను వెనక్కి తీసుకోకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఇంజ ఎల్లయ్య,బైరగోని బలరాములు, నాయకులు రామగళ్ల అశోక్, నరసింహస్వామి,బత్తుల చంద్రయ్య, కురుదుల సిద్దయ్య,ఇంజ నాగయ్య, మినలాపురం మల్లయ్య,మానేపల్లి నిర్మల, కర్రె మమత,కొమ్ము శిరీష, జంగిటి లక్ష్మి, పాకాల నవనీత,పికిలి భాగ్య, బొట్టు సుమలత, కస్తూరి కవిత, మోత్కూర్ ఎల్లమ్మ, బూరెల దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యామ్స్ పెన్ దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ సిటీ, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):**

పత్రికా రంగంలో 39 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ జర్నలిస్ట్ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ యాంశాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన దినపత్రిక యామ్స్ పెన్ తెలుగు,ఇంగ్లీష్ భాషలలో రూపుదిద్దుకున్న సందర్భంగా దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను వరంగల్ లోని వరంగల్ తూర్పు పరపతి జర్నలిస్ట్ సంఘ భవనంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిలో సుదీర్ఘ అనుభవం కలిగిన అంశాన్ని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న యాం స్పెయిన్ దినపత్రిక ఏకకాలంలో తెలుగు ఇంగ్లీష్ భాషలలో రావడం సంతోష్ దాయకమన్నారు అనతి కాలంలోనే ప్రజాదారణ పొంది అంచలంచెలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు జర్నలిస్ట్ పరపతి సంఘం హెచ్ 143 అధ్యక్షుడు కొరుకొప్పుల నరేందర్,ప్రధాన కార్యదర్శి బండి రవికుమార్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవనీత్ గౌడ్,కార్యదర్శి నీలారపు శివ,సీనియర్ జర్నలిస్ట్ వడిచర్ల శ్రీనివాస్,వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు కమటం వేణుగోపాల్,ప్రముఖ న్యాయవాది,మహానగరంలో దినపత్రిక ఎడిటర్ ఎర్రం శివశంకర్, ఆసెండ్ ఐటిఐ రవీందర్,సీనియర్ జర్నలిస్టులు శోభన్ కుమార్,టుడే ఫ్రీడమ్ వరంగల్,హన్మకొండ స్టాఫ్ రిపోర్టర్లు సతీష్ కుమార్,కందికట్ల వెంకట్,యామ్స్ పెన్ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్,హన్మకొండ రిపోర్టర్లు సమ్మూలాల్ సిద్ధూ,సాయి తదితరులు పాల్గొన్నారు.



# వేల గొంతులు లక్ష డప్పుల సమాయత్త సభలో పాల్గొన్న జిల్లా నాయకులు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



వేల గొంతులు లక్ష డప్పుల సుమావేశం ఫిబ్రవరి 3న హైదరాబాద్ లో విజయ వంతం చేసుకొనేందుకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మాదిగ కళా మండలి ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటి నేతృత్వంలో సోమవారం వడ్డేపల్లి రోడ్ పిఆర్ఆర్ భవన్ లో సమయత్త సభలో ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య మాదిగ,మాదిగ కళా మండలి ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయ కర్త గోల్కొండ బుచ్చన్న పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యామ్ మాదిగ,మాదిగ కళా మండలి ములుగు జిల్లా అధ్యక్షుడు రేలా కుమార్ మాదిగ.ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు తోకల రాంబాబు మాదిగ, ములుగు జిల్లా పక్షాన పెద్దఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, డిసెంబర్ 30 ( ప్రజాజ్యోతి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలో ఇటీవల బండ కొమురమ్మ, మారపాక కొమరయ్య మరణించారు. ఈ సందర్భంగా సోమవారం స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి వారి ఇరువురు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి ఒక్కొక్క కుటుంబానికి 5000/- ఆర్థిక సాయం చొప్పున ఇరువురు కుటుంబ సభ్యులకు 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎడమ కట్టమల్లు , ఉపాధ్యక్షులు గుండె యాదగిరి , మార్క శ్రీనివాస్ , మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, గౌడ సంఘం అధ్యక్షులు బొంగోని యాదగిరి గౌడ్ , పులిగిల్ల రాజు , మేకల రాజయ్య గారు,మారపాక శ్రీనివాస్ , మారపాక యాకస్వామి , బర్మా రాజు , తాటికొండ సంపత్ , బలిజ రాజు, పాలకుర్తి నాగరాజు, తాడూరు సునీల్,పులి రవి, దామెర శ్రీను, బొల్లం నాగరాజు,మేకల అనిల్, మరియు మృతుడి కుల పెద్దలు మరియు గ్రామ పెద్దలు , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైలారంలో అయ్యప్ప స్వాములకు వంట గిన్నెలు పంపిణీ

**రాయపర్తి, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి.**

అయ్యప్ప స్వాములకు ఎస్. ఆర్ .ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25,000 రూపాయలు విలువ గల వంట గిన్నెలు సోమవారం అందజేసిన ఎస్సార్.ఆర్. అర్.ఫౌండేశన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి. రాయపర్తి మండలం మైలారం గ్రామం అయ్యప్ప కమిటీ కోరిక మేరకు ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ అధినేత, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. అయ్యప్ప స్వాములు నిత్య అన్నదాన కార్యక్రమానికి వంట చేసుకోవడానికి ఇబ్బందిగా ఉందని చెప్పడంతో వారి కోరిక మేరకు 25,000 రూపాయల వంట గిన్నెలు హైదరాబాద్ ఆఫీసుకు పిలిపించి వారికి ఇప్పించడం జరిగింది. దీంతో అయ్యప్ప స్వాములు అందరూ సంతోషం వ్యక్తం చేశారు వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్ప స్వాములు వేడుకున్నారు.



# కౌన్సిలర్ బెదిరింపులకు భయపడేది లేదు

**సిపిఐ 25వ వార్డ్ మహిళ విభాగం నాయకురాలు పెద్దమాముల సంధ్య, బల్ల సత్యవతి.**




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 30.** కారల్ మార్క్స్ కాలనీ 25 వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతు, మహిళలు సమస్యల గురించి మాట్లాడితే కాలనీలో అందుబాటులో లేకుండా,వేరొక చోట ఉంటూ అందుబాటులో లేదని మాట్లాడితే మాట్లాడిన మహిళలపై ఎదురుదాడి చేయడం సిగ్గు సిగ్గు అని 25 వ వార్డు సిపిఐ మహిళా సంఘం నాయకురాలు.. పెద్దమాముల సంధ్య, బల్ల సత్యవతి అన్నారు. స్థానిక రావి నారాయణరెడ్డి భవన్లో వారు మాట్లాడుతూ,గత మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరపున గెలిచి అభివృద్ధి పేరిట మూడు పార్టీలు మారి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి, అందుబాటులో ఉంటాడని ఓట్లు వేసి గెలిపించిన తర్వాత ఇక్కడి నుండి వెళ్లి వేరొక చోట నివాసం ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా వాటర్ సమస్య, కోతుల బెడద, కుక్కల బెడద, అంతర్గత పారిశుద్ధ్యం, స్ట్రీట్ లైట్లు, ఇవే కాకుండా ఇంకేమైనా సమస్యలు ఉన్న చెప్పుకుందామని అనుకుంటే అందుబాటులో లేకుండా వేరొక చోట ఉండడంవల్ల స్థానిక మున్సిపల్ కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లిన తరుణంలో ఎవరైతే సమస్య పరిష్కరించాలని కోరుతారో వారి మీద మీరు గొడవ చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయా అని, ఒక్క సిపిఐ పార్టీ వల్లనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఇష్టం వచ్చినట్లు బెదిరించే విధంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు, సిపిఐ పార్టీ వల్లనే నువ్వు కౌన్సిలర్ గా గెలిచావు అనే విషయాన్ని మరిచిపోవద్దని అన్నారు మీరు కాలనీలో ఉండి సమస్యలు పరిష్కరించాలి తప్ప, సమస్య తీసుకపోయిన వారి పైన మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ 25వ వార్డు మహిళా నాయకురాలుపల్లెర్ల రజిత, నాగమణి, తోపాటు మిగతా నాయకురాలు పాల్గొన్నారు..

# వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం

**– యూనియన్ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు**

**– టియుడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు వచ్చే సంక్షేమ ఫలాలను అందించేందుకు కృషి చేస్తానని టియుడబ్ల్యు జే(ఐజేయు)ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం ఐజేయు యూనియన్ జిల్లా కమిటీ సమావేశం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల వాసు దేవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి షఫీ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ములుగు జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించేలా రాష్ట్ర యూనియన్ నాయకుల ఆదేశాలమేరకు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు.అందులోభాగంగా త్వరలో యూనియన్ రాష్ట్ర నాయకులతోపాటు స్థానిక ఎమ్మెల్యే,మంత్రి సీతక్క సహకారంతో సంబంధిత రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్దమైనట్లు పేర్కొన్నారు.అదేవిధంగా జిల్లా కమిటీతో కలసి ప్రతి మండలంలో పర్యటించి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. అంతేకాకుండా మండలాల్లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.యూనియన్ సభ్యులు ఎవరైనా యూనియన్ కు వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాబోయే నూతన సంవత్సరంలో స్థానిక వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబసభ్యులకు ఉచిత విద్యా,వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం షఫీ పలు అంశాలపై యూనియన్ జిల్లా కమిటీ సభ్యులతో చర్చించి యూనియన్ కు వ్యతిరేకంగావ్యవహరించిన ఇద్దరిని యూనియన్ నుండి తొలగించడం జరిగింది.ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బేతి సతీష్ యాదవ్,గంపల శివ, దాదుల నియంత్రణ కమిటీ అధ్యక్షుడు జాలిగం శ్రీనివాస్,స్టేట్ ఈసి మెంబర్ ఎనగందుల కొంరయ్య, యూనియన్ జిల్లా కమిటి సభ్యులు చుంచు రమేష్, జినుకల ప్రభాకర్,చింతల దేవేందర్,ముంద్రాతి ప్రతాప్, నిమ్మగడ్డ శ్రీను,ధర్మపురి శ్రీను,జనగాం దుర్గారావు, శ్రీను,సంపంగి నాగరాజు, గూగులమూడి హరికృష్ణ, కావిరి నర్సింహరావు, గోల్కొండ రాజు,ఎనగందుల శంకర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



ములుగు జిల్లా ములుగు మండలంలోని బందారుపల్లి గ్రామంలో ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కొండి సాంబశివ సహకారంతో సోమవారం కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కంటి శిబిరంలో 78 మంది గ్రామస్తులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించగా అందులో 13 మంది ప్రజలలకు కంటి ఆపరేషన్లు అవసరమని కంటి పరీక్షలు నిర్వహించిన ఆప్తాలమిక్ ఆఫీసర్ జె. తిరుమలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఈ స్క్రీనింగ్ టెస్ట్ లో కంటి ఆపరేషన్లు



చేయించుటకు మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు వీరిని హైదరాబాదులోని హాస్పిటల్ లో కంటి పరీక్షలు నిర్వహించి,వారిని తిరిగి ఇంటికి తిసుకువచ్చే బాధ్యత కూడా మాదే అని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బందారుపల్లి సెక్రెటరీ సోమ శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జంజిరాల దేవయ్య, ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మేరుగు రమేష్, సెక్రెటరీ చుంచు రమేష్, బందారుపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ డీలర్షిప్ పేరుతో ఏడు లక్షలు మోసపోయిన వ్యక్తి

**ఆన్లైన్ ప్రకటనలతో డబ్బులు పంపి మోసపోవద్దు**

**పాలకుర్తి సీఐ : మహేందర్ రెడ్డి**

**కొడకండ్ల / జనగామ, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ఆన్లైన్ ప్రకటనలు చూసి డబ్బులు పంపి మోసపోవద్దని పాలకుర్తి సీఐ జి. మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని హక్య తండా గ్రామానికి చెందిన గుగులోతు అశోక్ (27), ఫేస్ బుక్ లో ఫెర్టిలైజర్ ఇండియా లో డీలర్షిప్ లో చేరెందుకు అవకాశం ఉందని ప్రకటన చూశాడు. డీలర్ షిప్ కోసం తన వివరాలన్ని తెలియజేశాడు. డీలర్షిప్ కావాలంటే ముందుగా డబ్బులు చెల్లించాలని వారు కోరినట్టుగా వివిధ తేదీలలో ఏడు లక్షల రూపాయలు పంపి మోసపోయాడు. మోసపోయానని గ్రహించిన అశోక్ సోమవారం కొడకండ్ల పోలీసులు కు ఫిర్యాదు చేశారు. ఎస్సై చింతారాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా పాలకుర్తి సీఐ జి. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆన్లైన్ ప్రకటనలు చూసి మోసపోవద్దని ప్రజలకు తెలిపారు.

# ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

**హాజరైన హసన్ పర్తి మండల తహసిల్దార్ చల్లా ప్రసాద్**



**హసన్పర్తి,డిసెంబర్–30(ప్రజాజ్యోతి):** భరత రాజ్యాంగంపై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని హసన్ పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్ అన్నారు. సోమవారం హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫాజీల్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ దళితులు తమ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు. గ్రామంలో బాల కార్మికులు,వెట్టి చాకిరి ఉందా అని,దళిత వాడలలో కరెంటు, మంచినీటి, డ్రైనేజి సమస్య ఉన్నదా అని అదే విధంగా జోగిని, భానమతి గురించి సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి పథకాలను అందించాలని కోరారు. దళితులను ఇతర కులాల వారు సమానంగా చూడాలని కులవివక్షత చూపితే చట్ట రీత్యా నేరమన్నారు. మనషులందరూ సమానమేనని ఆ దిశగా అందరూ అడుగులు వేయాలన్నారు. ఆర్ఐ ఫాజిల్, గ్రామ మాజీ సర్పంచులు కాందారి బాగ్యలక్ష్మి,చిర్ర సుమలత,కృష్ణమూర్తి, విజయ్ కుమార్, దళిత వాధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల రవిందర్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, బుర్ర రంజీత్, చిట్యాల బాలరాజు,బాల చందర్, రాజు,కిరణ్,పరుశరాములు, రెవెన్యూ సిబ్బంది,గ్రామ పంచాయితి సిబ్బంది,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి, సీఐ రంజిత్ రావు

**శాయంపేట డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :** డిసెంబర్ 31 వేడుకలను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ రంజిత్ రావు అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్లోని తన ఛాంబర్ లో సీఐ విలేకరులతో మాట్లాడుతూ చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వవద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రిపుల్ రైడింగ్ కు అనుమతి లేదన్నారు. డిసెంబర్ 31 వేడుకలను పురస్కరించుకొని ప్రతి గ్రామంలో పోలీసులతో తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం మత్తులోనే తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో ప్రాణ నష్టం వాటిల్లుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఉండాలని అన్నారు. యువకులు మద్యం సేవించి రోడ్లపై ఉండవద్దని హెచ్చరించారు. మద్యం సేవించి పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## విద్యా హక్కు చట్టం ఉల్లంఘనకు సిద్ధమైన పాఠశాల విద్యాశాఖ అధికారులు ?

**భీమదేవరపల్లి డిసెంబర్ 30 ప్రజా జ్యోతి..**

తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా గత 25 రోజులుగా ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చి నిరవేదిక సమ్మెను నిర్వహిస్తున్న విషయం అందరికీ విదితమే. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్న విద్యాశాఖ ఉన్నతాధికారులు గత 18 సంవత్సరాలుగా సమగ్ర శిక్ష ఉద్యోగులను తమ సేవలకు వినియోగించుకొని ఇప్పుడు ఉపాధ్యాయులను విద్యేతర పనులకు ఆదేశాలివ్వడం. వారే విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించడం శోచనీయం. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘించడానికి ఉందా? దీనిపై సమాజంలోని ప్రతి ఒక్క ఉపాధ్యాయ సంఘాలతో పాటు ప్రజా సంఘాల నాయకులు ప్రజా సంఘాలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. హనుమకొండ జిల్లాలో డిపిఓ ఆఫీస్ లో సిస్టం అన లిస్టు ఒకరు, ఏపీవో ఒకరు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ముగ్గురు, మెసెంజర్లు ముగ్గురు, టెక్నికల్ పర్సన్ ఒకరు, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు 14 ,కంప్యూటర్ ఆపరేటర్లు 14 , మెసెంజర్ లో 14 , ఐఆర్పిలు 25 మంది ,స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో సి ఆర్ పి లు 40 మంది ,పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు 60 మంది ,9 కేజీబీవీ లలో 252 మంది, మొత్తం సమగ్ర శిక్షలో 451 మంది హనుమకొండ జిల్లాలో, రాష్ట్ర వ్యాప్తంగా 19352 , కాంట్రాక్టు ఉద్యోగులు పాఠశాల విద్యాశాఖ పటిష్టానికి కృషి చేస్తూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడం, ఆర్ఫాన్స్ , సెమీ ఆర్ఫాన్స్, బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యనందిస్తూ వెట్టి చాకిరి చాలీచాలని వేతనాలతో సేవలందిస్తున్నారు. తెలంగాణ ఉద్యమం జరిగిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులే ఉండరని చెప్పిన నాయకులు అధికారంలోకి రాగానే పాలకులు గత పది సంవత్సరాలుగా వీరి సర్వీస్ను క్రమబద్ధీకరించకుండా కనీస వేతనం అమలు చేయకుండా కుటుంబాలు బాగుపడకుండా పూనుకున్న పాలకులు గత 20 సంవత్సరాలుగా సమగ్రశిక్ష



ఉద్యోగులు ఎన్నో నిరసనలు, అసెంబ్లీ ముట్టడాలు దీక్షా శిబిరాలు నిర్వహించి విద్యాశాఖ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రతిపక్ష పార్టీల నేతలకు వినతులు ఇచ్చిన పట్టించుకున్న పాపాన లేదు. గత సంవత్సరం సెప్టెంబర్ 13 ,2023న ఇప్పటి ముఖ్యమంత్రి నాటి టిపిసిసి అధ్యక్షుని హోదాలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని హన్మకొండ ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద సందర్శించి మాట్లాడుతూ మీరు చేయాల్సింది ప్రజా కంటక పాలనైన బారాస ప్రభుత్వాన్ని గద్దదించాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తే మీ ఉద్యోగాలను క్షణకాలంలో క్రమబద్ధీకరించి పంపిస్తామని హామీ ఇచ్చి 13 నెలలు గడుస్తున్న ఎవరు పట్టించుకోకపోవడంతో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగస్తులు మనోవేదనతో తమ హక్కుల కోసం శాంతియుత మార్గంలో సమ్మె చేస్తున్న దరిమిల ప్రభుత్వాలు కఠిన నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదు. ఇట్టి విషయాన్ని ప్రజా సంఘాలు, సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచించి పాఠశాల విద్యాశాఖలో విద్యాభివృద్ధి కృషి చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన అర్థం చేసుకొని ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన అవసరం వచ్చి పడింది. ఉద్యమం ఉధృతం కాకముందే ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. ప్రజా పోరాటాలను తక్కువ అంచనా వేస్తే పాలకులకు గుణపాఠం చెప్పిన చరిత్ర తెలంగాణది.



## కాశి విశ్వనాధ్ ఆలయంలో అస్సి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన వేదికపై చిన్నారి రామరపు ధనశ్రీ

**భీమదేవరపల్లి డిసెంబర్ 30 ప్రజా జ్యోతి..**

కాశి విశ్వనాథ్ ఆలయంలో అస్సి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన వేదికపై మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన చిన్నారి రామరపు ధనశ్రీ తన ప్రతిభను చాటుకుంది.భారతీయ సనాతన ధర్మాన్ని అనుసరిస్తూ గంగానదిలో జరగనున్న మహా కుంభమేళలో భాగంగా ఉత్తర భారత దేశంలోని వారణాసిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాశీ విశ్వనాధుని ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ నిర్వహించిన ధార్మిక సంస్కృతిక కార్యక్రమాల్లో భీమదేవరపల్లి మండల ముల్కనూర్ గ్రామానికి చెందిన రామారపు సంధ్యారాణి, రాజు ల కూతురు ధనశ్రీ తన ప్రతిభను చాటుకుంది. వివరాల్లోకి వెళితే హనుమకొండ మయూరి నాట్య కళాక్షేత్రం వ్యవస్థాపకులు కుండే అరుణ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కాశి విశ్వనాథ్ ఆలయంలో అస్సి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన వేదికపై చిన్నారి రామరపు ధనశ్రీ చేసిన నమశ్శివాయతే గంగా ప్రవేశం నృత్య రూపకలకు మంత్రముగ్ధులు అయ్యారని గురువు కుండే అరుణ రాజ్ కుమార్ ధనశ్రీ తల్లిదండ్రులు ఎంతో అదృష్టవంతులని అభినందించారు .ధనశ్రీ ని ఘనంగా సత్కరించారు.

## డిసెంబర్ 31 వేడుకలపై సిఐ హరికృష్ణ కీలక సూచనలు

**మద్యం తాగి వాహనాలు నడపొద్దు: సిఐ హరికృష్ణ**

**మైనర్లకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వకండి**

**కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోండి**

**కమలాపూర్ సిఐ హరికృష్ణ ప్రజలకు పిలుపు..!**

**కమలాపూర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్**



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే డిసెంబర్ 31 న్యూ ఇయర్ వేడుకలపై పోలీసులు ఆంక్షలు విధించారు.హనుమకొండ జిల్లా కమలాపూర్ సిఐ హరికృష్ణ మండల ప్రజలకు కీలక సూచనలు చేశారు. న్యూ ఇయర్ వేడుకలను వీలైనంతవరకు కుటుంబ సభ్యులతో ఇంట్లోనే జరుపుకోవాలని కోరారు. మైనర్ పిల్లలకి ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని సూచించారు. మద్యం తాగి రోడ్డుపై వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా డీజేలు, సౌండ్ సిస్టమ్స్ అనుమతులు లేవని ఎవరైనా డీజేలు పెడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కమలాపూర్ ఠాణాలో రౌడీ షీటర్లకు ఏసిపి హెచ్చరికలు

**కమలాపూర్ రౌడీషీటర్లకు కౌన్సిలింగ్:ఏసిపి తిరుమల్**

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు..!**

**రౌడీ షీటర్ల పై పోలీసు నిఘా ఉంటుంది..!**

**కమలాపూర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్**

సమాజానికి కీడు చేసే, సమాజంలోని శాంతిని చెడగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాజీపేట ఏసిపి తిరుమల్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ పోలీస్ స్టేషన్లో మండలంలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలను ఇతర పండుగలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని రౌడీషీటర్లు ప్రవర్తలతో, ప్రవృత్తితో ప్రజలకు సేవ చేసే మార్గంలో ముందుకు సాగితే రౌడీషీట్లు ఎత్తివేస్తామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి ప్రజలను ఇబ్బందులు పెట్టి పంచాయతీలో భాగస్వామ్యమై గొడవలకు కారణమైతే కఠిన చర్యలు తీసుకుంటామని అలాంటి వారిపై ఉక్కు



పాదం మోపుతామని హెచ్చరించారు. మండలంలోని రౌడీషీటర్ల పై నిత్యం పోలీస్ నిఘా తప్పక ఉంటుందని గుర్తు చేశారు. కమలాపూర్ సిఐ హరికృష్ణ, ఎస్ఐ వీరభద్రం, పోలీస్ సిబ్బంది

## చిన్ననాటి సోపతికి.. స్నేహితుల ఔదార్యం

**రూ"15000 ఆర్థిక సహాయం అందజేత..!**

**బక్కయ్య కుటుంబానికి అండగా ఉంటాం..!**

**మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**

**కమలాపూర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్**

చిన్ననాటి స్నేహితుడు అనారోగ్యంతో మరణిస్తే ఇబ్బందులు పడుతున్న కుటుంబాన్ని చూసి ముందుకు వచ్చారు పదవ తరగతి బాల్యమిత్రులు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన సముద్రాల బక్కయ్య కుటుంబాన్ని ఎస్ఎస్సి 1986-1987 విద్యార్థులు ఆదుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఎదుర్కొంటున్న బక్కయ్య కుటుంబానికి రూ "15000 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సంపత్ రావు, దేశిని హరి శంకర్, లక్ష్మి నారాయణ, దేవా శ్రీనివాస్, రాజమౌళి, మంద శ్రీనివాస్, సూర్య ప్రకాష్, లక్ష్మి భవాని, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు

**భీంపల్లి లో మన్మోహన్ సింగ్ కు కొవ్వొత్తులతో నివాళి**

**కమలాపూర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్**

మాజీ ప్రధాని కాంగ్రెస్ నేత మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నేతలు కొవ్వొత్తులతో ఘన నివాళు లు అర్పించారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి మౌనం పాటించారు. భారతదేశ అభివృద్ధికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుక్కల కుమార్, సోషల్ మీడియా హుజురాబాద్ కోఆర్డినేటర్ వాసాల శ్రీనివాస్, నాయకులు కొల్లూరి రాజన్, తోట శంకర్, కొల్లూరి రమేష్, గుండారపు మధు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండి తాజ్, రామగిరి రామచందర్, కురిమిండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అరుణ ఫర్టిలైజర్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**పరకాల, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి.**

పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ ఎరువుల దుకాణం అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను అరుణ ఫర్టిలైజర్ షాప్ యజమాని గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడ ం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పరకాల నియోజకవర్గ ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియపరుస్తూ ఈ కొత్త ఆంగ్ల సంవత్సరంలో రైతులకు పంటలు బాగా పండి సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవనం సాగించాలని తెలిపారు.

# సీ ఎం కప్ కు సెలెక్ట్ అయిన ఉమా వైష్ణవి

**పరకాల, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి.**



హన్మకొండ జిల్లా పరకాల మండలం నుండి సీఎం కప్ కు( కరాటే )నుండి అంబాల ఉమావైష్ణవి ఎన్నికైనట్లు హన్మకొండ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి అశోక్ తెలిపారు. ఈ కరాటే పోటీలు హైదరాబాద్ లోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం లో 3 రోజుల పాటు జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఉమావైష్ణవి పరకాల మండలం నుండి రెండవ సారి సీఎం కప్ కు సెలక్ట్ అయి వెళ్లడం పట్ల హార్షం వ్యక్తం చేశారు.

# మెప్మా ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 30, ప్రజా జ్యోతి.**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం స్టాల్ ను ఏర్పాటు చేశారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులు తయారు చేసిన కాటన్ దుస్తులు, పచ్చళ్ళు, కాటన్ బ్యాగులు విక్రయించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్ ను డీఆర్వో వై. వి. గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు రజిత, రాణి తదితరులు పాల్గొన్నారు.



# సంతోషాలతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

మొదటి పేజీ తరువాయి

డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని. అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని. ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని. ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని. అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కల్సి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.



# గతంలో ప్రభుత్వమే ఇచ్చిన భూమిపై దళితులకు హక్కులు కల్పించాలి

**హసన్ పర్తి,డిసెంబర్-30(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన దళితులకు సంబందించిన కత్తి గట్టు అసైన్డ్ భూమిపై సర్వ హక్కులు కల్పించాలని దళితులు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్యకు వినతి పత్రం సమర్పించారు. గత మూడున్నర దశాబ్దాల క్రితం ఆగస్టు 21, 1985 వ సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భీమారం గ్రామంలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన సుమారు 82 కుటుంబాలకు కత్తి గట్టు ప్రాంతంలోని సర్వే నంబర్స్ 340, 354, 340/66, లో గల 70 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని అర్హులైన వారి అందరికీ ఒక్కొక్క కుటుంబానికి 15 గుంటల చొప్పున ఇవ్వడం జరిగిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టా పాస్ పుస్తకాలు, శాశ్వత యాజమాన్య పత్రాలు ఇవ్వడం జరిగిందని,ఈ భూమి యొక్క పహానిలలో వీరి పేర్లు కలిగి ఉన్నారు. ఇట్టి భూమిపై అప్పటినుండి ఈ కుటుంబాల వారు యాజమాన్య హక్కులను కలిగి వర్షాకాలం పంటలు పండించుకున్నామని తెలిపారు. ఈ భూమిలో నుండి కొందరు ఆడపడుచులకు పసుపు కుంకుమల కింద భూమి రాసి ఇవ్వడం జరిగిందని,2014లో తెలంగాణ నూతన రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ధరణి పోర్టల్లో తెలంగాణ పాస్ బుక్ కోసం మండలంలో పలుమార్లు దరఖాస్తు కూడా పెట్టుకున్నామని తెలిపారు. ఈ ప్రాంతం గుండా ఓ ఆర్ ఆర్ రోడ్డు మంజూరు అవ్వడం తో అప్పటి పాలక వర్గాల పాలకులు ఈ ప్రాంతంపై ఈ భూములను ఆక్రమించుకోవాలని తలంపుతో 2017లో ఈ ప్రాంతంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వస్తుందని బూటకపు వార్తలు ప్రచారం చేసి అప్పటి ఎమ్మార్వో కు ఈ భూమి యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. దీనిపై మేమంతా స్పందిస్తూ అప్పటి నుండి గౌరవ తహశీల్దార్లను కలిసి మాకు న్యాయం చేయాలని అభ్యర్థిస్తూ పలుమార్లు విన్నవించుకోవడం జరిగింది.



ఈ భూమిలో నుండి ఓ ఆర్ ఆర్ వెళ్లడం ద్వారా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు భూమి కోల్పోయిన వారికి నష్టపరిహారం కూడా ఇవ్వడం జరిగిందని,ఈ భూములను నమ్ముకొని ఉన్న మా దళిత కుటుంబాలకు మీరు దయ తలచి ఆ భూములకు సంబంధించిన తెలంగాణ పాస్ బుక్కులు, యాజమాన్య హక్కులు మాకు కల్పించాల్సిందిగా మా శాసనసభ్యులను కూడా ప్రాధేయ పడడం జరిగినది, కానీ మాకు న్యాయం జరగడం లేదని, తమ పేర్లు భూ మాత లో పొందుపర్చి తమకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శోభన్ బాబు,భీమారం గ్రామ భూ పోరాట సమితి అధ్యక్షులు సంగాల కోటేశ్వర్,సెక్రెటరి సంగాల పరమేశ్,కోశాదికారి సంగాల పాల్,ఉపాధ్యక్షులు సంగాల యాదగిరి,జాయింట్ సెక్రటరి సంగాల కిషన్, జాయింట్ ట్రేజరర్ సంగాల క్రాంతి కుమార్, కార్యవర్గ సభ్యులు సంగాల యూద, సంగాల జయ ప్రకాష్, సంగాల రమేష్,సంగాల బుజ్జమ్మ,సంగాల శుశీల,సంగాల నిర్మల,సంగాల రాజేష్, సంగాల మాణిరాజు తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఖాజీపేట ఏసీపీ పుప్పాల తిరుమల్



**హసన్ పర్తి,డిసెంబర్-30(ప్రజాజ్యోతి):**
పోలీస్ లు ప్రజలతో సన్నిహితంగా మెలగాలని కాజీపేట్ ఏసీపీ పుప్పాల తిరుమల్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను ఖాజీపేట డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తనిఖీ చేశారు. సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసీపీ కి పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ఏసీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల ట్రిపుల్ సి ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలు, అలాగే కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను ఏసీపీ స్టేషన్ ఇన్స్ స్పెక్టరును అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పరిశీంచారు. అనంతరం ఎసిపి మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణ కై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలని,ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నిజాయితీ తో పనిచేయాలని తెలిపారు. ఏసీపీ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో, ఇన్స్ స్పెక్టర్ వి. చేరాలు, ఎస్సైలు రవి, సిద్దయ్య తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎగుమతి చేసే ఉత్పత్తులకు వసతులు కల్పిస్తాం

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:** జిల్లా నుంచి ఎగుమతి చేసే ఉత్పత్తులను ఎక్కువ చేయటానికి అన్ని వసతులు కల్పిస్తామని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఎగుమతి చేసే ఉత్పత్తుల యొక్క పరిమాణాన్ని అయా ఎగుమతుల అసోసియేషన్ ద్వారా సేకరించి తెలియజేయాలని, సంబంధిత ఉప సంఘాలలో చర్చించి నివేదిక సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా జిల్లా నుంచి బియ్యం, గ్రానైట్, మిరపకాయలు, టెక్స్టైల్ ఉత్పత్తులు ఎగుమతి



అవుతున్నాయని అన్నారు. ఎగుమతి దారుల సమస్యలను తెలియ జేయాల్సిందిగా సూచించారు. ఎగుమతి చేయుటకు ఇంకనూ వీలున్న ఉత్పత్తుల వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు. ప్రతి, మిర్చి, ధాన్యము పండించే రైతులకు అవగాహన కల్పించి నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేయుటకు ప్రోత్సహించవలసింది గా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఉపసంచాలకులు డి జి ఎఫ్ టి శైలజ హైదరాబాద్ నుంచి వర్చువల్గా ,ఎల్ డి యం శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రానైట్ అసోసియేష న్ అధ్యక్షులు చక్రధర్ రెడ్డి మరియు సంబంధిత అధికారు లు పాల్గొన్నారు.

# ముగిసిన పందిళ్ళ స్మారక నాటకోత్సవాలు

**హసన్ పర్తి,డిసెంబర్-30(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీ, చలనచిత్ర అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో పందిళ్ళ శేఖర్ బాబు స్మారక నాటకోత్సవాలు సోమవారం ముగిశాయి. నాలుగు రోజుల కార్యక్రమంలో భాగంగా చివరి రోజు హనుమకొండ భీమారం వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో సభాధ్యక్షులు వనం లక్ష్మీకాంతరావు, ముఖ్యఅతిథి తడకమ్మల రాంచందర్ రావు, మోత్కూరు మనోహరరావు, సాదు శ్యాం ప్రసాద్,నిభాని పోడి సుబ్బారాజు, ఆకుల రాజమౌళి ,అటికం రవీందర్ (రాజు) 55వ డివిజన్ నాయకులు, రాయి కంటి సురేష్ , ఏనుగు శివాజీ నాయుడు, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తదనంతరం డాక్టర్ ఓడపల్లి చక్రపాణి (ప్రముఖబుర్రకథ కళాకారుడు,రంగస్థలం నటుడు, హనుమకొండ జిల్లా నాటక సమాజాల అధ్యక్షుడు ) బండారి సుభాష్ యోగా గురువుకు సంస్థ కార్యవర్గంవారు సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యానకర్తగా కాజీపేట తిరుమలయ్య వ్యవహరించారు.తదనంతరం నాల్గవ రోజు నాటకం కాకతీయ నాటక కళాపరిషత్ అధ్యక్షుడు రాజారపు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో తడకమళ్ళ రాంచందర్ రావు రచనలో దేవరాజు రవీందర్ రావు దర్శకత్వం చేసిన మహారాణి రుద్రమదేవి చారిత్రాత్మక పద్యనాటకం ప్రదర్శించారు. ఈ నాటకానికి సంగీతం సురభి కొండలరావు ,ఈ



నాటకానికి పారితోషక దాతలుగా ఓడపల్లి చక్రపాణి ఉన్నారు. ఈ కార్యక్రమానికి అటికం రవీందర్ కి.శే వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కళాకారులకు, ప్రేక్షకులకు భోజన సదుపాయాలు గత నాలుగు రోజులుగా కల్పించగా ఆకుల టెంట్ హౌస్ సదానందం, కి.శే వారి తండ్రి , సోదరుని జ్ఞాపకార్థం కుర్చీలు టెంట్ దాతగా , కళాకారులకు జ్ఞాపికలను ఆకుల సునీల్ అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడు ఆకుల సదానందం గారు,గూడూరు బాలాజీ,నాటక కళాకారులు సురభిహారిక, మాడిశెట్టి రమేష్ గారు,సీత వెంకటేశ్వర్లు ,వనపర్తి ప్రసాద్, మాలి విజయరాజ్,జూలూరి నాగరాజు, చెన్నబోయిన రామదాసు,అక్కనపల్లి రవీందర్,ముంద్రాతి రవీందర్, శివ సాయి కళామండలి ఏలుకుర్తి హవేలీ కళాకారులు, స్థానిక నాయకులు, కవులు, కళాకారులు, కళాభిమానులు, భీమారం ప్రేక్షక మహాశయులు అధిక సంఖ్యలో పాల్గొని సంపూర్ణంగా వీక్షించి ఆనందించారు.

# అంధుల క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎంపీ డా.కడియం కావ్య

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 30, ప్రజా జ్యోతి.**
హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల విద్యార్థులు రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. అంధుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలి లిపిలో క్యాలెండర్ రూపొందించిన అంధ విద్యార్థులను ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంధ విద్యార్థులు సాధారణ విద్యార్థులకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని రంగాల్లో వారి ప్రతిభను కనపరుస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను పోత్సహించారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదినోత్సవం సందర్భంగా జనవరి 4వతేదీన లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల స్థాపకుడు దివంగత నలివేల కుమారస్వామి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు ఎంపీ డా.కడియం కావ్యను ప్రత్యేకంగా ఆహ్వానించారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నలివెల కళ్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

